

7 లో..

విద్య, వినయ సంపన్నుడు..

# కృష్ణప్రసాద్

వరంగల్ లోక్‌సభ బరిలో రిటైర్డ్ డీజీపీ

పరిశీలిస్తున్న భారతీయ జనతా పార్టీ

వరంగల్‌తో విడదీయలేని బంధం

ఆర్గనైజేషన్‌తో ఎన్నో సేవా కార్యక్రమాలు

రాజకీయంగానూ తనదైన ముద్ర

ఎంపీగా ఎన్నికైతే మారనున్న సామాన్యుడి బతుకు చిత్రం


# వరంగల్ వాయిస్

Evening Daily


www.warangalvoice.net

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 184 సోమవారం | 22 జనవరి 2024 | పేజీలు : 08 | వెల రూ. 5


## విలువలకు కట్టుబడి ఉన్నాం

వరంగల్ వాయిస్ దినపత్రిక ప్రజాస్వామ్య పద్ధతిలో, రాజ్యాంగ బద్ధంగా, పూర్తి పాత్రికేయ విలువలతో నడుస్తోంది. ఈ విషయంలో ఎలాంటి భేషజాలు లేకుండా పూర్తి నిబద్ధతతో పనిచేస్తున్నాం. అయితే కొందరు రాజ్యాంగం కల్పించిన పత్రికా స్వేచ్ఛను హరించి కలాలకు సంకెళ్లు వేయిస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. సూర్యుని మీద ఉమ్మేస్తే తిరిగి వారి మొఖం మీదే పడుతుందన్న కనీస ఇంకిత జ్ఞానాన్ని మరిచి ప్రవర్తిస్తున్నారు. ఇలాంటి తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు. ఏదైనా వార్త తప్పుగా అనిపిస్తే దానిపై ఖండన ఇవ్వాలి.. దానిని ప్రచురించకుంటే డిఫర్ మేషన్ వేసుకోవాల్సి ఉంటుంది. అలాంటిదేమీ లేకుండా వార్తలు రాస్తే భయపెట్టిస్తామన్న ధోరణిలో సీపీకి ఫిర్యాదు చేయడం పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించడమే అవుతుంది. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో వారి మాటకు అడ్డు చెప్పిన వారిపై కేసులు పెట్టించి బొక్కలో వేయించిన సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి. ఇప్పుడు కూడా నేను నగర ప్రథమ పౌరురాలిని..నేను చెప్పినట్టే అందరూ వినాలి అన్న పోకడలతో వ్యవహరిస్తే బీఆర్ఎస్ పార్టీ పుట్టి మునగడం ఖాయం. ఈ విషయాన్ని పార్టీ పెద్దలు కూడా గ్రహించాల్సిన అవసరం ఉంది. ఆమె వ్యవహార శైలి అంతేనని ఊరుకుంటే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లోనూ అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలే వస్తాయని గుర్తెరగాలి. మేయర్ సీపీకి ఇచ్చిన ఫిర్యాదులో అన్ పార్లమెంటరీ పదాలు వాడినట్లు ఆరోపించారు. ఆమె పేర్కొన్న రెండు వార్తల్లో ఎక్కడా మేము అలాంటి పదాలను వాడలేదని ఘంటా పథంగా చెప్పగలం. అవసరమైనతే ఆ కథనాలను మరో సారి చదువుకొమ్మని సలహా ఇస్తున్నాము. అర్థం కాకపోతె ఎవరినైనా సంప్రదించి విషయం తెలుసుకోవాల్సిందిగా సూచిస్తున్నాం.. అంతేకాని బెదిరింపులకు పాల్పడుతాం.. కేసులు పెడతాం.. అంటే భయపడేందుకు ఎవరూ సిద్ధంగా లేరని గ్రహించాలి. దీనిని గుర్తెరిగి వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తిపై సీపీకి ఇచ్చిన ఫిర్యాదును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. పత్రికా రంగంలో అపూర్వ అనుభవం ఉన్న వారి సౌజన్యంతో పనిచేస్తున్న మా పత్రిక ప్రజల అవసరాలను, ఆకాంక్షలను గుర్తించి వారికి అనువైన కథనాలను ప్రచురించడం మా నైజం అని మరో మారు గుర్తు చేస్తున్నాం.

- సామల సూర్యప్రకాష్
న్యూస్ నెట్ వర్క్ ఇంచార్జి



Gundu Sudharani
Mayor
Greater Warangal Municipal Corporation
Warangal - Telangana State.

Cell: 8304000007
Email: gundusudharani.mayor@gmail.com

తేదీ: 20-01-2024.

To
The Commissioner of Police,
Warangal Commissionarate,
Warangal.

విషయం:- నిరాధారమైన తప్పుడు వార్తలు ప్రచురిస్తూ నా యొక్క వ్యక్తిగత ప్రతిష్టను దిగజారుస్తూ సమాజంలో అప్రదిష్ట చేస్తున్న వరంగల్ వాయిస్ ఈ-పేపర్ ఎడిటర్ పై చట్టరీత్య తగు చర్య తీసుకోవడం గురించి.

-o0o-

నేను వరంగల్ మహా నగరపాలక సంస్థ మేయర్ గారిని తమతో విన్నవించుకోను విషయము ఏమనగా వరంగల్ వాయిస్ అనే పేరుగల ఈ-పేపర్ ని ప్రచురిస్తున్న గడ్డం [illegible] అనే వ్యక్తి నా పై తరుచుగా తప్పుడు వార్తలు ప్రచురిస్తున్నారు, [illegible] 2024 రోజున నేను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లుగా "మేయర్ జంప్" అనే [illegible] అన్ పార్లమెంటరీ బాషలో వార్తను ప్రచురించాడు మరియు [illegible] రోజున "క్యాడర్ లేని లీడర్ మనకొద్దు" అనే శీర్షికతో తప్పుడు [illegible] ఇట్టి ఈ-పేపర్ ను Whatsapp, Social Media లో పోస్ట్ చేసి [illegible] గౌరవాన్ని మరియు ప్రతిష్టను భంగపరుస్తూ నన్ను సమాజంలో [illegible] ప్రథమ పౌరురాలిని అయినా నన్ను అప్రదిష్టపాలు చేస్తున్న [illegible] చట్టరీత్య తగిన చర్య తీసుకోగలరని మనవి.

ఇట్లు
G. Sudharani
శ్రీమతి గుండు సుధారాణి,
నగర మేయర్.



వివరాలు 2లో..

# వార్తలు రాస్తే.. కేసులా?

## బెదిరింపులకు పాల్పడుతున్న మేయర్

వార్తా కథనాలను ఖండించకుండా సీపీకి ఫిర్యాదు

అన్ పార్లమెంటరీ పదాలంటూ అసత్య ప్రచారం

ఖండిస్తున్న మేధావులు, పాత్రికేయులు

కార్పొరేషన్ ముట్టడికి సిద్ధపడుతున్న పౌర సంఘాలు, కుల సంఘాలు

పార్టీ పరువు పోతుందంటున్న బీఆర్ఎస్ నేతలు

హుందాగా వ్యవహరించాల్సిన వరంగల్ మహా నగర పాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి విచక్షణ కోల్పోయి ప్రవర్తిస్తున్నారు. వార్తలు రాస్తే కేసులు పెడతామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. ప్రజలనుంచి, పార్టీ శ్రేణుల నుంచి అందిన సమాచారం మేరకు కథనాలను ప్రచురిస్తే అవి తన వ్యక్తిగత ప్రతిష్టను దిగజారుస్తున్నాయంటూ వరంగల్ పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయడం చర్చనీయాంశంగా మారింది. తప్పుడు వార్తలు ప్రచురితమైతే వాటికి ఖండన ఇవ్వడం సర్వసాధారణం. అలాంటిదేమీ లేకుండా అధికారంతో విర్రవీగుతున్న ఆమె వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తిపై ఫిర్యాదు చేశారు. ఆయనపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలంటూ అభ్యర్థించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో పోలీసులను తమ ఇంటి మనుషులుగా వాడుకున్న ఆమె ఇప్పుడు కూడా అవే పోకడలకు పోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వరంగల్ వాయిస్ ఎడిటర్‌పై పెట్టిన కేసును ఉపసంహరించుకోకుంటే పెద్ద ఎత్తున కార్పొరేషన్ ముట్టడికి పాల్పడేందుకు పలువురు మేధావులు, పాత్రికేయ సంఘాలు, పౌర సంఘాలు, కుల సంఘాలు సిద్ధపడుతున్నాయి. - వరంగల్ వాయిస్, వరంగల్





8లో..

## అంతా రామమయం

ఆదర్శ జీవితానికి రాముడు ప్రతీక

ప్రాణ ప్రతిష్ఠతో మార్మోగుతున్న రామనామం

బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్

శివనగర్‌లోని రామాలయంలో ప్రత్యేక పూజలు



2లో

## కుక్కల దాడి ఘటన కలచివేసింది

రాష్ట్ర దేవాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

ఆసుపత్రిలో చిన్నారి పరామర్శ

# వార్తలు రాస్తే.. కేసులా?



**బెదిరింపులకు పాల్పడుతున్న మేయర్**

**వార్తా కథనాలను ఖండించకుండా సీపీకే ఫిర్యాదు**

**అన్ పార్లమెంటరీ పదాలంటూ అసత్య ప్రచారం**

**ఖండిస్తున్న మేధావులు, పాత్రికేయులు**

**కార్పొరేషన్ ముట్టడికి సిద్ధపడుతున్న పౌర సంఘాలు, కుల సంఘాలు**

**పార్టీ పరువు పోతుందంటున్న బీఆర్ ఎస్ నేతలు**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి జర్నలిస్టులపై బెదిరింపులకు పాల్పడుతోంది. తనకు అడ్డు వచ్చిన వారిపై కేసులు పెడతానంటూ బెదిరిస్తోంది. తప్పుడు కథనాలు రాశారంటూ చాటు మాటుగా దుమ్మెత్తి పోస్తోంది. తాను నగర ప్రథమ పౌరురాలినని, తాను చెప్పినట్టే అందరూ వినాలంటూ హెచ్చరికలు జారీ చేస్తోంది. ఏకంగా వరంగల్ సీపీకి ఫిర్యాదు చేసి తగిన చర్యలు తీసుకోవాలంటూ ఆదేశిస్తోంది. తన ఫిర్యాదును జీడబ్ల్యూఎంసీ అధికారిక గ్రూపులో పెట్టి వైరల్ చేస్తోంది. ఇదిలా ఉండగా ఆమె వ్యవహార శైలితో పార్టీకి చెడ్డ పేరు వస్తోందంటూ పలువురు బీఆర్ ఎస్ నేతలు మండిపడుతున్నారు. ఆమెలో మార్పు రాకుంటే వరంగల్ లో పార్టీ మనుగడ కష్టంగా మారుతుందంటూ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ తోపాటు బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఫిర్యాదు చేశారు. పత్రికల్లో వచ్చిన అభ్యంతరకర వార్తలకు ఖండన ఇవ్వడం పరిపాటిగా వస్తోందని ఇదేమీ పట్టించుకోకుండా పార్టీని అప్రతిష్టపాలు చేసేలా మేయర్ వ్యవహరిస్తోందంటూ ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం. దీంతో తనకు వ్యతిరేకంగా వార్తలు రాస్తే సహించేది లేదు అన్న సంకేతాలను ఆమె ప్రజల్లోకి పంపిస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### నవ్విపోదురుగా నాకేంటి..

వసుంధర మహిళా బ్యాంక్ చైర్ పర్సన్ నుంచి.. వరంగల్ మహా నగర పాలక సంస్థ మేయర్ వరకు ఆమె ఎదిగిన తీరు, అవలంబించిన రాజకీయ విధానాలు జగమెరిగిన సత్యమే! ఆమె నీతిమంతురాలినంటూ తనకు తానుగా గొప్పగా చెప్పుకుంటూ తన ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి వార్తలు రాశాడని వరంగల్ సీపీకి ఫిర్యాదు చేయడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజాక్షేత్రంలో ఉన్న వారిపై పరిస్థితులకు అనుగుణంగా అనుకూల, వ్యతిరేక వార్తలు రావడం సర్వసాధారణమైన విషయం. అయితే ప్రచురితమైన కథనాల్లో అవాస్తవాలు ఏమైనా ఉంటే ఎవరైనా వివరణ ఇస్తారు. కానీ ఆమె అలా చేయకుండా ఏకంగా తప్పుడు వార్తలు రాశాడంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుధారాణి పిటిషన్ ఇచ్చినంత మాత్రాన ఇక్కడ జంకె వారు ఎవరూ లేరు. మా పత్రికకు జరిగే నష్టమేమీ కూడా లేదు. ఆ పిటిషన్ లో అన్ పార్లమెంటరీ పదాలేమీ లేవు.

### ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలి..

తమకు వివిధ మార్గాల ద్వారా వచ్చిన సమాచారాన్ని వార్తలుగా మలిచే జర్నలిస్టులపై ప్రజాప్రతినిధులు బెదిరింపులకు గురిచేయటం తగదని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ బాధ్యులు హితువు పలికారు. గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి సీనియర్ జర్నలిస్టు గడ్డం కేశవమూర్తిపై చేసిన ఫిర్యాదును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. భావ ప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగించే ఎలాంటి ప్రయత్నాలను సమాజం సహించబోదన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ సమస్యనైనా చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చని, వార్తా ప్రచురణలపై ఏమైనా అభ్యంతరాలుంటే వివరణలు ఇవ్వవచ్చని, లేదా సంప్రదింపుల ద్వారా తమ అభిప్రాయాలను వెల్లడించవచ్చని, అలా కాకుండా తమకు వ్యతిరేక వార్తలు రాస్తే కేసులు పెడతామన్న ధోరణి ప్రజాప్రతినిధిగా ఉన్నవారికి సరికాదని హితువు పలికారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తున్న జర్నలిస్టులపై ఫిర్యాదులు చేయటం మంచి కాదని అన్నారు. 24 గంటల్లోగా జర్నలిస్టు కేశవమూర్తి పై చేసిన ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలని మేయర్ గుండు సుధారాణికి విజ్ఞప్తి చేస్తున్నామని, లేకుంటే తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శి, కోశాధికారి వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, బొళ్ల అమర్ హెచ్చరించారు.



### తగ్గేదే లే.. : గడ్డం కేశవమూర్తి

మేయర్ గుండు సుధారాణి నీతిమంతురాలట.. భూములు, భవనాలు అమ్ముకుంటూ రాజకీయం చేస్తున్నారట.. ఆమె ఒక్క పైసా లంచం తీసుకోదట.. కాంట్రాక్టర్లు, అధికారుల నుంచి నెలవారి కమిషన్లు ఆమెకు అసలే రావట.. చెక్ బౌన్స్ కేసులే లేవట.. మొదటినుంచి ఆమె ఒకే రాజకీయ పార్టీలో కొనసాగుతున్నారట.. అవకాశాలు వచ్చినా పార్టీలు మారలేదంటారామే.. ఆమె ఆస్తులన్నీ హారతి కర్పూరంలా కరిగిపోయాయంట.. పద్మశాలి కులం పేరుతో ఆమెకు ఏ పదవి రాలేదట.. స్వయం కృషితో రాజకీయాల్లో ఎదిగారట.. కుల ఐక్యత, సంఘటితం కోసం ఆమె విశేష కృషి చేశారట.. ఇవి నిజాలేనా? ఇందులో ఎంత వాస్తవం ఉందో విజ్ఞులైన ప్రజలు ఆలోచించాలని వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి కోరారు. పైన పేర్కొన్న విషయాలన్నీ ఓరుగల్లు ప్రజానీకానికి తెలుసన్నారు. అన్ని వరుస క్రమంలో బయటికి వస్తాయి. నిజాలను నిక్కచ్చిగా ప్రజలకు తెలియపరిచే ప్రయత్నం చేస్తాం. ఇందులో ఎన్ని అవాంతరాలు ఎదురైనా తగ్గేదే లే అంటున్నారు. ఉడుత ఊపులకు భయపడేది లేదన్నారు. మూడున్నర దశాబ్దాలు జర్నలిజం వృత్తిలో ఎందరినో చూశాను.. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులతో కలిసి పని చేశాను.. పలువురిపై అనుకూల, వ్యతిరేక వార్తలు రాసి ప్రశంసలు పొందాను.. కాని మీలాగా నాపై పోలీసులకు ఇప్పటివరకు ఎవరూ ఫిర్యాదు చేయలేదన్నారు. అవినీతి పునాదులపై సౌధాలు నిర్మించుకున్న వారి బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. మీ వెనక ఎవరు ఉన్నా వదిలి పెట్టేది లేదన్నారు. మీ పొలిటికల్ కెరీర్ లో ఒక్క రూపాయి కూడా ఎవరి నుంచి తీసుకోలేదని భద్రకాళి అమ్మవారి సాక్షిగా చెప్పగలరా అంటూ ప్రశ్నించారు. నిజా నిజాలు ఆలస్యంగా నైనా తెలుస్తాయి. అన్ని విషయాలు కోర్టులోనే తేల్చుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు కేశవమూర్తి ప్రకటించారు.

## కుక్కల దాడి ఘటన కలచివేసింది



**వరంగల్ వాయిస్, వరంగల్ :** పిల్లలపై కుక్కల దాడి ఘటన తనను కలచివేసింది రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అవేదన వ్యక్తం చేశారు. నగర పరిధిలోని 21 వ డివిజన్ ఎల్ బీ నగర్ లో ఆదివారం కుక్కల దాడిలో గాయపడి గార్డియన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారిని మంత్రి పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వ పరంగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భం మంత్రి మాట్లాడుతూ ఆడుకునే పిల్లలపై కుక్కలు దాడి చేయడంతో తప్పించుకునే క్రమంలో పరుగెత్తి ఇంటి గద్దెపై పడడంతో తీవ్ర గాయమైందన్నారు. చేతులపై కుక్క గాట్లు ఉన్నాయని, పిల్లలకు అంటీ రేబిస్ ఇంజక్షన్ లు ఇవ్వటం జరిగిందన్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించినట్లు తెలిపారు. బల్దియా పరిధిలో ప్రతి రోజు 30 కుక్కలను పట్టుకొని 20 కుక్కలకు శస్త్ర చికిత్సలు నిర్వహించి 2-3 రోజులు పర్యవేక్షణలో ఉంచడం జరుగుతుందని, కుక్కలకు శస్త్ర చికిత్సలు చేసే క్రమంలో పిల్లలు కనకుండా ఆపరేషన్ లు నిర్వహించి సంతానోత్పత్తిని కట్టడి చేస్తున్నట్లు తెలిపారు. కుక్కలు వేసవి సీజన్ లో ఉద్రేకంగా ఉంటాయని (సంతానోత్పత్తి సమయంలో) ఇలాంటి తరుణంలో జాగ్రత్తగా ఉండాలని, పిల్లలను కుక్కలు సంచరించే ప్రాంతంలోకి పంపకుండా చూడాలన్నారు. గతంలో మాదిరి గా కుక్కలకు విషాహారం ఇచ్చి చంపడానికి వీలులేదని, పెటా, బ్లూ క్రాస్ వంటి స్వచ్ఛంద సంస్థలు మూగా జీవాల సంరక్షణకు పనిచేస్తున్నాయని తెలిపారు. కుక్కలకు ముందస్తుగా రాబీస్ ఇంజక్షన్లు ఇచ్చి కరిచినా, గాయమైనా ప్రమాదం కలుగకుండా చేస్తున్నామన్నారు. ఎప్పటి కప్పుడు జీడబ్ల్యుఎంసీ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఘటన అత్యంత బాధాకరం అని, కుక్కలు, కోతుల నియంత్రణకు తగు ప్రణాళికలు సిద్దం చేస్తామని మంత్రి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా, సీఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

### కుక్కలు, కోతులను అరికట్టాలి..

గ్రేటర్ వరంగల్ లో కుక్కలు, కోతుల బెడదను అరికట్టాలని, వాటి నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలని కోరుతూ డీవైఎఫ్ఐ, సీఐటీయూ నాయకులు డి.తిరుపతి, సింగారపు బాబు, టి.ఉప్పలయ్య, కూస రాజేష్ తదితరుల ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ సెల్ లో డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు.

## ఫ్రూటీ పాయింట్ ప్రారంభం

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** స్థానిక గ్రంథాలయం వద్ద మై పరివార్ ఆర్గానిక్ ఓపీసీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫ్రూటీ పాయింట్ ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి రసాయనాలు వాడని పండ్లు, కూరగాయల జ్యూసులను మాత్రమే జ్యూస్ పరంగా అందిస్తామని మై పరివార్ కంపెనీ చెప్పినట్లు తెలియజేశారు. ఇలాంటి స్వచ్ఛమైన జ్యూస్ లను వాడితే ఆరోగ్య సమస్యలు దరిచేరకుండా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మై పరివార్ ఎండీ.బొంత రాజు, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు బంక సరళ, మై పరివార్ ఈశ్వరరావు, విజయలక్ష్మి, నేతాజీ, లక్ష్మణ్, అనిల్, బర్నే రాజు, సుధాకర్, రవికుమార్, మురళి, ఐత కుమార్ పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే నాగరాజు ప్రత్యేక పూజలు



**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** అయోధ్య రామ జన్మభూమి రామ మందిరంలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికి వర్ధన్నపేట శాసనసభ్యుడు కేఆర్ నాగరాజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం హనుమకొండ జిల్లా లోని హసన్‌పర్తి మండల పరిధిలోని 1వ డివిజన్ ముచ్చర్ల గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఎమ్మెల్యే నాగరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి గత ప్రభుత్వం మన ఊరు మనబడి కార్యక్రమంలో ఎంపికైన పనులను ప్రారంభించకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పనులను పూర్తి చేస్తామని సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు చిర్ర నరేష్ గౌడ్, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డితో పాటు మండల గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మహిళా నేతకు పరామర్శ



**వరంగల్ వాయిస్, నెల్లికుదురు :** నెల్లికుదురు మండలంలో నైనాల గ్రామ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చిర్ర శ్రీనివాస్ గౌడ్ సతీమణి పార్టీ మహిళ నాయకురాలు విజయనిర్మల ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయలై ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటికి రాగా ఆమె నివాసంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదళ్ల యాదవ రెడ్డి పరామర్శించారు. సంఘటన జరిగిన తీరు తెన్నులు, ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు నాయిని శ్రీపాల్ రెడ్డి, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేష్, బీఆర్ఎస్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్, యాసం యాకయ్య, ఆయా పార్టీల నాయకులు దండంపెల్లి వెంకట సాయిలు, యాసం టీడీపీ వెంకటేశ్వర్లు, కొమ్మనబోయిన యాకయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పట్టాలు ఇవ్వాలని మంత్రికి వినతి



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** ఉర్సు శివారు కరీమాబాద్ నానమీయతోట సర్వే నంబరు 340, 341 ప్రభుత్వ భూముల్లో గత 26ఏళ్ల నుంచి 250 కుటుంబాలు పక్కా ఇల్లు నిర్మించుకొని జీవనం కొనసాగిస్తున్నారు. వీరికి 58జీవో ప్రకారంగా పట్టాలు ఇవ్వాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, కలెక్టర్ ప్రావీణ్యకు సోమవారం సీపీఎం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ముక్కెర రామస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉర్సు శివారు నానమియా తోట 40 డివిజన్లో గత 26 ఏళ్ల ప్రభుత్వ భూమిలో మైనార్టీ, బీసీ, దళితులు 250 కుటుంబాలు కూలి నాలి చేసుకొని బ్రతుకుతున్నారు. ఈ ప్రాంతంలో అనేకసార్లు గత ప్రభుత్వం 58జీవో ప్రకారంగా పట్టాలిస్తామని విచారణ చేసి ఫొటోలు దింపుకొని పోయిన పరిస్థితి ఉంది. అయినా రెవెన్యూ అధికారులు, గత ప్రభుత్వం పట్టాలు ఇవ్వలేదని ఆరోపించారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం, పేదల పక్షాన ఉంటున్న ప్రభుత్వం ఈ జిల్లా మంత్రిగా 58జీవో ప్రకారంగా పట్టాలు ఇచ్చి పేదలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ అక్బర్ ఖాన్, ఎండీ ఆలం, సింగారపు కృష్ణ, ఎండీ ఆసిఫ్ పాల్గొన్నారు.

# ఉత్తమ సర్పంచిగా శ్రీపతిబాపుకు జాతీయ అవార్డు



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ గ్రామ సర్పంచ్ శ్రీపతిబాపు కు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అవార్డు లభించింది. జనవరి 21న హైదరాబాద్ లోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో బీఎస్ఏ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ జాతీయ సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏటా వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న ప్రముఖులకు ఈ అవార్డు అందజేస్తున్నట్లు తెలిపారు. బహుజన సాహిత్య అకాడమీ సర్పంచ్ శ్రీపతిబాపు కృషికి గుర్తింపుగా 2023సంవత్సరానికి గాను ఉత్తమ సర్పంచ్ జాతీయ అవార్డు అందజేయడం జరిగిందని అన్నారు. గత సంవత్సరం అక్టోబర్ 15న ఢిల్లీలో జరిగిన ఆల్ ఇండియా నేషనల్ కాన్ఫరెన్స్ లో ఈ అవార్డు తీసుకోవాల్సి ఉండేదని, అనివార్య కారణాల వల్ల అక్కడికి వెళ్లలేకపోయామని, గ్రామానికి సేవ చేసినందుకు ఈ అవార్డు రావడం నాకు సంతోషంగా ఉందని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. పల్లె ప్రగతి, స్వచ్ఛ భారత్ లో మండల, జిల్లా ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులు సాధించామన్నారు. పరిశుభ్రమైన గ్రామం కోసం సొంత ఖర్చుతో 13నెలల పాటు చెత్త సేకరణ కు ట్రాక్టర్ ఏర్పాటు చేయడం జరిగిందని, చెట్ల పొదలతో అల్లుకుపోయిన గోదావరి దారులు శుభ్రం చేయడం జరిగిందని, కళాశాల గ్రౌండ్ శుభ్రం చేయడం, యువతకు క్రీడలు, ప్రతిభా ప్రోత్సాహకాలు అందజేయడం జరిగిందన్నారు. బస్టాండ్ ఆవరణలో మరుగుదొడ్లను సొంత ఖర్చుతో బాగు చేయడం జరిగిందని, కరోనా సమయంలో దాతల సహకారంతో అన్నదానం నిర్వహించామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర అధ్యక్షుడు యం యం గౌతమ్, రాష్ట్ర కోఆర్డినేటర్ హెచ్ విష్ణు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల విజయ్ కుమార్, సెలక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షుడు తాటికంటి ఐలయ్య, జాతీయ బీసీ సంఘం జిల్లా బాధ్యులు విజ్జగిరి సమ్మయ్య తదితరులు ఉన్నారు.

## శ్రీ కుంకుమేశ్వరాలయంలో రేవూరి పూజలు



**వరంగల్ వాయిస్, పరకాల :** అయోధ్య రామాలయంలో శ్రీరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా పరకాల పట్టణంలోని శ్రీ కుంకుమేశ్వర ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి వారిచే వేదమంత్రోత్సవాల మధ్య ఘనంగా ఉత్సవాల నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ శ్రీరాముడు ప్రతి ఒక్కరికి ఆదర్శమూర్తి అని, తండ్రి మాటను జవదాటని తనయుడిగా, సోదరులను అభిమానించిన అన్నగా, భార్య దూరమైన నిరంతరం అమె కోసం పరితపించే భర్తగా, ప్రజల సంక్షేమం కోసమే వారి మాటకు విలువిచ్చిన రాజుగా ఎక్కడా ధర్మం తప్పకుండా మనిషి అనేవాడు ఇలా జీవించాలని చూపించినవాడు శ్రీరాముడన్నారు. శ్రీరాముడి అడుగుజాడలలో నడిచే ప్రతి ఒక్కరూ సమాజంలో ఆదర్శమూర్తులుగా గొప్ప పేరు తెచ్చుకుంటారని ఆయన అన్నారు.

## కేయూకు బడ్జెట్‌లో నిధులు పెంచాలి



**వరంగల్ వాయిస్, కేయూ :** తెలంగాణ రాష్ట్ర వార్షిక బడ్జెట్ లో కాకతీయ విశ్వవిద్యాలయానికి నిధులు పెంచే విధంగా కృషి చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శేషు మాట్లాడుతూ 2024-25 వార్షిక బడ్జెట్ లో కాకతీయ విశ్వవిద్యాలయానికి రూ.150కోట్ల నిధులు కేటాయించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. గతంలో ప్రభుత్వం కాకతీయ విశ్వవిద్యాలయానికి తక్కువగా నిధులు కేటాయించడం వలన విశ్వవిద్యాలయం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయానికి రాబోయే బడ్జెట్ లో నిధులు పెంచడానికి నా వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కుమార్ స్వామి, డాక్టర్ రమేష్, డాక్టర్ రాంబాబు, డాక్టర్ నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్‌లోకి నూతన ఎలక్ట్రిక్ సూపర్ ఆటో




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మార్కెట్ లోకి నూతన మోంట్రా ఎలక్ట్రిక్ సూపర్ ఆటో ప్యాసెంజర్ వాహనాన్ని సోమవారం హనుమకొండ ఆర్ఈసీ సిద్దార్థ నగర్ లోని కీర్తి మోటర్స్ షోరూం వారు లాంచ్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రీజినల్ హెడ్ సేల్స్ శైజు ఎస్ కుమార్, రీజినల్ హెడ్ సర్వీస్ సందీప్ నాయుడు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎలక్ట్రిక్ ప్యాసెంజర్ ఆటో వాహనం పొల్యూషన్ లేకుండా కాపాడుతుందని సింగిల్ ఛార్జింగ్ 4.5గంటలు పెడితే సుమారు 160కిలోమీటర్ల వరకు వస్తుందన్నారు. ఆటో ప్యాసెంజర్ల బరువు 750కిలోల వరకు ఆపుతుందని ఈ ఆటోను మెటలీక్ బాడీతో తయారు చేశారన్నారు. ఈ వాహనానికి మోడ్ స్విచ్ లతో కూడిన ఆటోమెటిక్ డ్రైవింగ్ ఉంటుందని 2.5సెకండ్ లకు 40కిలోమీటర్ల స్పీడ్ తో పోతుందని పేర్కొన్నారు. వాహనం 5సంవత్సరాల వరకు గ్యారంటీ ఉంటుందని, దీని ధర 3.72లక్షలు వరకు ఉంటుందని తెలిపారు. ఈ ఆటో వాటర్ ప్రూఫ్ ఆటో అని షోరూంకు పరిధిలోనే సర్వీసింగ్ ఉందని, ఎలాంటి ప్రాబ్లెమ్ వచ్చిన కష్టమర్లకు అందుబాటులోనే మెకానిక్స్ ఉంటారని చెప్పారు. కష్టమర్లకు సేవలు అందించడానికే ఈ షోరూంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొప్రైటర్స్ చందుపట్ల సత్యపాల్ రెడ్డి, కీర్తి రెడ్డి, శ్రవణ్ రెడ్డి, హరీష్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గొల్లకురుమలను ఇబ్బంది పెట్టడం సరికాదు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రెండో విడత గొర్రెల పంపిణీ కోసం డీడీలు కట్టిన గొల్లకురుమలకు గొర్రెల పంపిణీ చేయకుండా ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతి కాదని తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా కన్వీనర్, 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. తెలంగాణ గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం (జీఎంపీఎస్ ) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఉర్సు కురుమ వాడ తన కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గొల్ల కురుమల అభివృద్ధి కోసం గొర్రెల పంపిణీ కార్యక్రమం ప్రారంభించిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గొల్లకురుమలకు రెండు విడతలుగా పంపిణీ చేయాలని నిర్ణయించి మొదటి విడత గొర్రెల పంపిణీ పూర్తి చేసిందని ఆయన పేర్కొన్నారు. రెండో విడత గొర్రెల పంపిణీ కోసం గొల్లకురుమల దగ్గరుండి డీడీలు కట్టించిందని, గొర్రెలు పంపిణీ చేసే క్రమంలోనే ఎలక్షన్లు రావడంతో గొర్రెల పంపిణీ ఆగిందని ఆయన అన్నారు. ఎలక్షన్ అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో గొర్రెల పంపిణీ నిలిపివేశారని ఆయన అన్నారు. గొర్రెల పంపిణీ చేస్తారని ఆశతో అప్పులు తెచ్చి డీడీలు కట్టారని, తక్షణమే గొర్రెల పంపిణీ కార్యక్రమం ప్రారంభించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, జిల్లా ఉపాధ్యక్షులు గడ్డి రవి, కావటి సారయ్య, జిల్లా కమిటీ సభ్యులు నాంచారి కుమారస్వామి, పులిపాటి శ్రీనివాస్, కొమ్ము రాజు, కుండే రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అక్షింతలతో చిన్నారులకు ఆశీర్వాదం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అయోధ్యలోని రామాలయంలో బాల రామయ్య రామ్ లల్లా విగ్రహం ప్రతిష్ఠించిన ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని హనుమకొండ బాలసముద్రంలోని మల్లికాంబ మనో వికాస కేంద్రంలో పండగ వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భద్రకాళి దేవస్థాన ప్రధాన అర్చకుడు శేషు హాజరై అయోధ్య రామ అక్షింతలతో మల్లికాంబ చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతమంది పిల్లలతో ఈ పుణ్య కార్యక్రమం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. పిల్లలు రామ లక్ష్మణ జానకి వేషధారణతో, సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సాహ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మల్లికాంబ నిర్వాహకులు బండా రామలీల, ప్రొ.పద్మ, బండ సదానందం, కోడం కళ్యాణ్, సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టాభి రాముడికి పంచామృత అభిషేకం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నగరంలోని 20వ డివిజన్ లోని అతి పురాతన ప్రసిద్ధిగాంచిన కాకతీయ రాజులు నిర్మించిన రంగనాథ స్వామి దేవాలయంలో రంగనాథ స్వామి దేవాలయం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఉదయం రంగనాథ స్వామి మూలవిరాట్ కు ప్రత్యేక అభిషేకాలు చేశారు. అయోధ్య నగరంలోని రాముడి ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా దేవాలయంలోని పంచలోహ విగ్రహాలకు పంచామృతాలతోని అభిషేకాన్ని అత్యంత వైభోవోపేతంగా నిర్వహించారు. మధ్యాహ్నం 12గంటల నుంచి ఒంటిగంట వరకు ఏకనామం నిర్వహించారు. భక్తుల సహాయ సహకారాలతో మహా అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగనాథ స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వంగరి రవి, స్థానిక కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, ప్రధాన కార్యదర్శి చిలుపూర్ సురేష్, కోశాధికారి సుల్తాన సమ్మక్క, ఆలయ ప్రధాన అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు విరాటి ప్రకాష్ రెడ్డి, మౌటం శ్రీనివాస్, వంగరి సమ్మయ్య, రాగుల ప్రసాద్, కూరపాటి రవికుమార్, పిట్టల కోటి, మెరుగు సురేష్, మంచాల సృజన, శ్రీనివాస్, కోలా కవిత, కూరపాటి రోజా, గడ్డం భాస్కర్ తదితర భక్తులు పాల్గొన్నారు.

## రాముడికి చిరుధాన్యాలతో నైవేద్యం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** అయోధ్య రామ మందిరం ప్రాణ ప్రతిష్ఠ పుణ్యకార్యాన్ని పురస్కరించుకొని భక్తులు వివిధ రీతులలో, పూజలతో పాటు అనేక భక్తి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో హనుమకొండ రికార్డ్ సర్వీస్ సొసైటీ మిల్లెట్ హబ్ నిర్వాహకురాలు మిల్లెట్ కుకింగ్ ఎక్స్పర్ట్ కుసుమ కవిత తనదైన రీతిలో చిరుధాన్యాలతో(మిల్లెట్స్)తో తయారు చేసిన కొర్రల పాయసం, ఊదల పులిహోర, రాగి పిండి పూస (మురుకులు), సామల ఉప్మా, ప్రసాదాలను రాముల వారికి నివేదించి తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆరోగ్యకరమైన మినిట్స్ తో చేసిన నైవేద్యాలను ఆ రాములవారికి నివేదించటం తన అదృష్టంగా భావిస్తు ప్రజలలో వీటి పట్ల అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో యశోద, జ్యోతి, సింధు, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టిని కలిసిన జంగా



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హైదరాబాద్ సెక్రటేరియట్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను సోమవారం డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## 5వ తరగతి ప్రవేశ పరీక్ష గడువు పెంపు



**వరంగల్ వాయిస్, పరకాల :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల 2024-2025 విద్యాసంవత్సరానికి గాను ఐదో తరగతి ప్రవేశానికి నిర్వహించే ప్రవేశ పరీక్షకు ఆన్ లైన్ లో జనవరి 23లోపు దరఖాస్తు చేసుకోవాలని పరకాల సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ శోభారాణి ఒక ప్రకటనలో తెలిపారు. 11 పిబ్రవరిన ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. నాలుగో తరగతి చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ జనరల్ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి ఈ సంవత్సరం 4వ తరగతి చదువుతున్నట్లుగా ధ్రువీకరణ పత్రాన్ని అనగా బోనోఫైడ్ లేదా స్టడీ సర్టిఫికెట్ అప్లోడ్ చేయవలసి ఉంటుందన్నారు.

## తాళ్ల పద్మావతి ఒలింపియాడ్ స్కూల్‌లో..



**వరంగల్ వాయిస్, కాజీపేట :** అయోధ్య బాల రాముడి విగ్రహ ప్రతిష్ఠ జరుగుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని కాజీపేటలోని తాళ్ల పద్మావతి స్కూల్ లో సంబరాలు ఘనంగా జరిపారు. లక్ష్మణ, సీత సహిత రాముడి విగ్రహానికి పూజలు నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థి, విద్యార్థినిలు హిందీ, తెలుగు భాష అక్షరాలతో జైశ్రీరామ్ అనే ఆకారంలో కూర్చుని తమ భక్తిని, సంతోషాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో తాళ్ల పద్మావతి విద్యాసంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం, డైరెక్టర్లు డా.తాళ్ల వంశీ, చైతన్య, కోఆర్డినేటర్ అఫ్జల్ ఉన్నీసా, మహేందర్ రెడ్డి, భాగ్యలక్ష్మి, యామిని, రాకేష్ రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో..



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ట్రస్ట్, వాసవి వనిత క్లబ్ సంయుక్తంగా చిన్నారులకు వేషధారణ పోటీలు నిర్వహించారు. ఈ వేషధారణ పోటీలో పాల్గొన్న చిన్నారులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను జడ్జీలుగా ముగ్గురు ఉపాధ్యాయునులు వై.ఉమాదేవి, యు.తిరుమల, ఈ.సునీత నిర్ణయించిన ప్రకారంగా వాసవి క్లబ్స్, వాసవి క్లబ్స్ డిస్ట్రిక్ట్ 101ఏ వైస్ గవర్నర్ వేమిశెట్టి కిషోర్ కుమార్ అధ్యక్షత వహించి ఈ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హెూం క్లబ్, వనిత క్లబ్ పీఎస్టీలకు, చిన్నారుల తల్లిదండ్రులకు, న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన ఉపాధ్యాయులకు అయోధ్య రామ విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అధ్యక్షురాలు సోమ రజిని, కార్యదర్శి సోమ రాధాకృష్ణ, కోశాధికారి పుల్లఖండం ప్రభాకర్ రావు, పీఎస్టీల అధ్యక్షురాలు వేమిశెట్టి స్రవంతి, కార్యదర్శి శ్రీరామ్ మంజుల, కోశాధికారి నడిపల్లి అలేఖ్య, సభ్యులు ఇమ్మడి రవికుమార్, రేణుకుంట్ల సుమన్ లక్ష్మీకాంతరావు, యధా సంతోష్, తోర్నాల సుమన్, కర్లపాటి కృష్ణారావు, గెల్లి మురళి, చీదర కిషోర్, సోమ సుమతి. వేమిశెట్టి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానాన్ని ప్రారంభించిన నాయిని



**వరంగల్ వాయిస్, న్యూ శాయంపేట :** నగరంలోని 31వ డివిజన్ దుర్గాదేవి కాలనీలో దుర్గాదేవి యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అయోధ్యలోని బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపన కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని, అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగావరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ వేల్పుల మోహన్ రావు, దుర్గా దేవి కాలనీ యూత్ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీజ



**వరంగల్ వాయిస్, ములుగు :** కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.శ్రీజ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజావాణి లో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కారం చూపాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో మొత్తం (14) దరఖాస్తులు రాగా, అందులో (06) రెవెన్యూ, (08) ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య, డీఐఓ అప్పలనాయుడు, డీఈ ఎలక్ట్రిసిటీ నాగేశ్వరరావు, చీఫ్ ప్లానింగ్ అధికారి ప్రకాష్, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, డీఎస్ఓ అధికారి సర్దార్ సింగ్, డీఆర్ డీ అధికారి నాగ పద్మజ, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, జిల్లా వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మాక్షి గుండం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలోని 30వ డివిజన్ లో పాలిథీన్, ప్లాస్టిక్ సంచుల వ్యర్థాలతో నిండిపోతున్న పద్మాక్షి గుండాన్ని కాలుష్య రహితంగా మార్చడానికి గుండం చుట్టూ ఎత్తైన ఐరన్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం పద్మాక్షి గుండం కట్ట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంబటి కుమార స్వామి అధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి గిరి రాజయ్య, కోశాధికారి నల్లెల రాజయ్యలు గ్రీవెన్స్ లో మెమోరాండం సమర్పించారు. స్పందించిన అధికారులు నిధులు విడుదల కాగానే పనులు ప్రారంభిస్తామన్నారు. అనంతరం అధ్యక్షుడు అంబటి కుమార స్వామి మాట్లాడుతూ హనుమకొండలో అతి ప్రాచీనమైన చారిత్రక ప్రాశస్త్యం గల పద్మాక్షి గుండం దైవ భక్తుల మూర?త్వంతో ఒక డంపింగ్ యార్డ్ గా మారి కంపు దుర్వాసనతో వాకర్స్, భక్తులు కట్టపై ఉండలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.

## యాదవులు రాజకీయంగా ఎదగాలి



**వరంగల్ వాయిస్, కాటారం :** యాదవులు రాజకీయంగా చైతన్యం కావాలని ఆ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం కాటారం మండల కేంద్రంలో వారు ఐదు మండలాలకు సంబంధించిన అడ్ హక్ కమిటీల నిర్మాణంలో భాగంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల్లో రాజకీయాలకు అతీతంగా పదవులను చేజిక్కించుకోవాలని వారు సూచించారు. ఈ సమావేశంలో గద్దం కొమురయ్య యాదవ్, అబ్బినవెన ఐలయ్య యాదవ్, గద్దం మల్లేష్ యాదవ్, గడవెని దేవేందర్ యాదవ్, గద్దం చంద్రయ్య యాదవ్, మొగిలి రాజ్ కుమార్ యాదవ్, ఆత్మకూరు కుమార్ యాదవ్, తొట్ల శ్రీశైలం యాదవ్, తొట్ల బాపు యాదవ్ లు అడ్ హక్ కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.

## పెండింగ్ వేతనాలను విడుదల చేయాలి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మహబూబాబాద్ జిల్లాలో వివిధ గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న సిబ్బంది పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రగతి శీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (అనుబంధం ఐఎఫ్ టీయూ) జిల్లా అధ్యక్షుడు పాడియా బీకు డిమాండ్ చేశారు. తొర్రూరు మండలంలోని పరికరాల, చీకటాల, మాటేడు, వెంకటాపురం, చర్లపాలెం, సత్యపురం తదితర గ్రామాలలో రాష్ట్ర ప్రథమ మహాసభ పోస్టర్స్ ను విడుదల చేశారు. ముఖ్య అతిథిగా గా హాజరై బీకు మాట్లాడారు. రాష్ట్ర ప్రథమ మహాసభలు ఈనెల 28లో వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నామని అన్నారు. యూనియన్ మండల అధ్యక్షుడు గుండాల సోమనర్సయ్యతో పాటు లింగమూర్తి, వెంకన్న, ముక్తిలింగం, యాకన్న, శీను, యాకయ్య, వెంకన్న, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 26న రైతాంగ ర్యాలీని జయప్రదం చేయాలి




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఈనెల 26న జరుగు రైతాంగ ర్యాలీని జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్ కేఎం) పిలుపునిచ్చింది. జిల్లా కేంద్రంలో న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో సోమవారం సంయుక్త కిసాన్ మోర్చా కన్వినింగ్ కమిటీ సమావేశం కామ్రేడ్ ఉమాగాని సత్యం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముల్కూరు జగన్న, సనప పొమ్మన్న, జి.నక్రు, మేక వీరన్నలు మాట్లాడుతూ బీజేపీ, మోడీ కేంద్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాల క్రితం మూడు నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తున్నట్లుగా పార్లమెంటులో ప్రకటించడం జరిగింది. భారత రైతాంగానికి రైతాంగ పోరాటాన్ని విరమించమని కోరగా ఎస్కేయం జాతీయ కమిటీ రైతాంగానికి రాతపూర్వకంగా హామీ ఇస్తేనే ఢిల్లీ పోరాటాన్ని విరమించేది లేదని తేల్చి చెప్పాం. ఆ నేపథ్యంలో డిమాండ్లు 1.ఎంఎస్పీ మద్దతు ధర చట్టం తేవాలని. 2.రైతు రుణ విముక్తి చట్టం తేవాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కేంద్ర విద్యుత్ సవరణ చట్టం 2020 బిల్లును రద్దు చేయాలని, ఢిల్లీ కేంద్రంగా జరిగిన పోరాటంలో పాల్గొన్న రైతులపై పెట్టిన అన్ని కేసులను బేషరతుగా ఎత్తివేయాలని, ఢిల్లీ పోరాటంలో అమరులైన 763మందికి ఎక్స్ గ్రేషియా ఒక్కొక్కరికి రూ.50 లక్షల చొప్పున చెల్లించాలని, 50సంవత్సరాల నిండిన ప్రతి రైతుకు నెలకు పదివేలు చొప్పున పెన్షన్ ఇవ్వాలని, లఖింకేరి సంఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, తదితర డిమాండ్లను వాతపూర్వకంగా రాసి ఇచ్చి రెండు సంవత్సరాలు అయినా కూడా ఒక్క డిమాండ్ ను నేటికీ కూడా బిజెపి ప్రభుత్వం అమలు చేయలేదు. దీనికి నిరసనగా ఈనెల 26న పై డిమాండ్లు అమలు చేయాలని ఎస్ కేఎం జాతీయ కమిటీ పిలుపులో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరుగు భారీ ర్యాలీలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు రైతాంగానికి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు గుజ్జు దేవేందర్, ఎస్.కె బాబన్న, ముంజంపల్లి వీరన్న, చింతకుంట్ల వెంకన్న, ఎస్కె తాజ్ పాషా, పైడ్ల యాకన్న పాల్గొన్నారు.

# సామాన్యుడు శక్తివంతంగా మారవచ్చు

### జాతీయ అవార్డు గ్రహీత పరికిపండ్ల అశోక్



**వరంగల్ వాయిస్, గీసుకొండ :** ఒక మనిషి శక్తివంతమైన ఆలోచనలు, నమ్మకాలు, అలవాట్లు ప్రవర్తనలతో ఉన్న సామాన్యుడు కూడా శక్తివంతంగా మారవచ్చునని ప్రముఖ సైకాలజిస్ట్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ అశోక్ పరికిపండ్ల అన్నారు. విద్యతోనే సమాజంలో గౌరవం-ముందడుగు సాధ్యమని, శాస్త్రీయ ప్రణాళిక -పునశ్చరణతో పరీక్షల్లో విజయం సాధించవచ్చునని, విద్యార్థులు చదువుకునే వయసులోనే వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని, ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, చదువు అనే నిచ్చెనతో ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చునని, విద్యార్థులు ఇటువంటి ప్రేరణ కార్యక్రమాలను సద్వినియోగపరు చుకోవాలని ఆయన సూచించారు. సోమవారం గీసుకొండ మండలంలోని వంచనగిరి గ్రామం కస్తూర్బా విద్యాలయం లో స్పెషల్ ఆఫీసర్ బిందు అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం ఆదేశాల మేరకు ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని 10వ తరగతి విద్యార్థులకు మూడు నెలల పాటు నిర్వహించే రాష్ట్రవ్యాప్త ప్రేరణ కార్యక్రమంలో మాట్లాడారు. తెలంగాణ నేత్ర, శరీర, అవయవ దాతల సంఘం వరంగల్ అధ్యక్షుడు మల్లారెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత ప్రేరణ సదస్సులు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ అశోక్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థుల పరీక్ష ఫలితాలను పెంపొందించుటకు పరీక్షల్లో విజయం సాధించాలంటే అనే అంశంపై ఉచితంగా ప్రేరణ సదస్సులు సైకాలజిస్ట్ ల సంఘం సహకారంతో నిర్వహించనున్నామని, విద్యార్థులు, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సద్వినియోగపరచుకోవాలన్నారు. వివరాలకు ఫోన్ నెంబర్ 9989310141లో సంప్రదించాలని తెలిపారు. విద్యార్థులు చదువుకునే పద్ధతులు, జ్ఞాపకశక్తి మెలకువలు, టెన్షన్ అధిగమించే మార్గాలను సోదాహరణంగా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం రజిత, సువర్ణ, కవిత, కృష్ణవేణి, రజితలతో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదివాసుల హక్కులకు భంగం కలిగిస్తున్న డీఎల్‌పీఓ



**వరంగల్ వాయిస్, ములుగు :** ఆదివాసుల హక్కులకు భంగం కలిగిస్తున్న ములుగు డీఎల్ పీఓ, జాకారం సర్పంచ్, మరికొంద మందిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆదివాసి నాయకపోడ్, ములుగు గట్టమ్మ పూజారుల ఆధ్వర్యంలో ములుగు జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీజకు వినతిపత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకపోడ్ జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్ మాట్లాడుతూ ఆదివాసీ నాయకపోడ్ గట్టమ్మ పూజారులుగా మా తాతల తరం నాటి నుంచి నేటి వరకు 70సంవత్సరాలుగా గట్టమ్మ పూజారులుగా కొనసాగుతున్నామన్నారు. ఆదివాసి నాయకపోడు పూజారుల ఆచార సంస్కృతి సాంప్రదాయాలను భంగం చేసే విధంగా జాకారం సర్పంచ్ రమేష్, డీఎల్ పీఓ స్వరూపారాణి చేస్తున్నారని మండిపడ్డారు. ఆదివాసులకు సంక్రమిస్తున్న హక్కులను భంగం కలిగే విధంగా మా ఆర్థిక స్థితిగతులపై మన్ను కొట్టే విధంగా చేస్తున్నారని అన్నారు. అధికారులకు తెలియకుండా జాకారం సర్పంచ్ రమేష్, డీఎల్ పీఓ సుధారాణి ఇద్దరు కలిసి టెండర్లు ప్రక్రియ నిర్వహిస్తున్నారని అన్నారు. వ్యక్తిగత స్వార్థం కోసం టెండర్లకు పిలుస్తున్న జాకారం సర్పంచ్ రమేష్ పై చట్టబద్ధ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గట్టమ్మ ప్రధాన పూజారులు కొత్త సదయ్య, కొత్త లక్ష్మయ్య, అరిగెల సమ్మయ్య, ఆకుల మొగిలి, కొత్త రమేష్, అరిగెల రవి, చిర్ర మహేందర్, అరిగెల పూర్ణచందర్, చిర్రా ముతేష్ పాల్గొన్నారు.

## హక్కులను కాల రాస్తే ఊరుకునేది లేదు..

### జాకారం సర్పంచ్ దాసరి రమేష్



**వరంగల్ వాయిస్, ములుగు :** జాకారం గ్రామపంచాయతీ పరిధిలోని గట్టమ్మ దేవాలయంపై సంబంధిత అధికారులు, జాకారం గ్రామ పంచాయితీ పాలకవర్గం, జాకారం తెనుగు పూజారులు, నాయకపోడు పూజారుల సమక్షంలో చేసిన తీర్మానం మేరకు అధికారుల ఆదేశాలతో టెండరు ప్రకటన ఇవ్వగా అధికారులను, గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని వ్యతిరేకిస్తూ పత్రికా ప్రకటనలు ఇవ్వడం సరికాదని జాకారం సర్పంచ్ దాసరి రమేష్ అన్నారు. గత నెలరోజులుగా లక్షలాది భక్తులు కోరినకోర్కెలు నెరవేరాలని గట్టమ్మతల్లికి కానుకలరూపంలో బంగారు, వెండి, విదేశీ కరెన్సీ, స్వదేశీ నగదు డబ్బులు వేస్తే ప్రభుత్వానికి ఎలాంటి లెక్కలు చెప్పకుండా దోచుకోవడమే కాకుండా కొబ్బరికాయలు, బెల్లం చట్టవిరుద్ధంగా అమ్ముకొనుటకు అలవాటు పడి సంవత్సరంలో 23నెలలు కూడా వారే దోచుకుంటూ ఒక్కసెల టెండర్ పెడితే ఒర్వలేకపోతున్నారని ఆరోపించారు. గ్రామ పంచాయతీకి సర్వహక్కులు ఉండి పంచాయితీరాజ్ చట్టం ప్రకారం గ్రామపంచాయతీ పాలకవర్గ తీర్మానంతో సంబంధిత అధికారి డీఎల్ పీఓ ఆదేశానుసారం టెండర్ ప్రకటన ఇచ్చామన్నారు. గ్రామపంచాయతీ హక్కులను కాల రాస్తే ఊరుకునేది లేదన్నారు.

# బీఆర్ఎస్‌ను ఆ దేవుడు కూడా రక్షించలేడు

## పార్టీకి రాజీనామా చేసిన రాష్ట్ర నాయకుడు పీఎల్ శ్రీనివాస్ ఫైర్



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ను ప్రజలు తిరస్కరించి, ఓడగొట్టినా పార్టీనాయకులు మాత్రం ఇంకా ఆత్మ పరిశీలన చేసుకోవడం లేదని పార్టీ రాష్ట్ర నాయకుడు పీఎల్ శ్రీనివాస్ విమర్శించారు. తాము చేసిన తప్పులను ఇప్పటికీ తెలుసుకోలేని నాయకులు నడిపే బీఆర్ఎస్ పార్టీని ఇకపై ఆ దేవుడు కూడా రక్షించలేడన్నారు. సోమాజీగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. చివరకు పార్టీని నడిపే అగ్ర నాయకులు కూడా 'బీఆర్ఎస్ ను ఓడించడమే తెలంగాణ ప్రజలు చేసిన తప్పు' అని మాట్లాడుతున్నారని, ఆత్మవంచనతో ఉండలేకనే, పార్టీకి రాజీనామా చేస్తున్నానని తెలిపారు. ఏ పార్టీలో చేరేదీ నా శ్రేయోభిలాషులతో చర్చించి, త్వరలోనే వెల్లడిస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'కొందరు బీఆర్ఎస్ నేతలు చేసిన అక్రమాలతోనే పార్టీ ఓడిపోయింది. ఓటమికి ఒక్క కేసీఆర్ నే బాధ్యుడిని చేయడం మాత్రం సరైంది కాదు. టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్ గా మార్చిన రోజే... పార్టీకి తెలంగాణతో ఉన్న పేగుబంధం తెగిపోయింది. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని తుంగలో తొక్కారు, ఉద్యమకారులను దూరంపెట్టి రాజకీయాలు చేశారు. అర్హత ఉన్న నాయకులను దూరంపెట్టి, అర్హతలేని వారికే పదవులిచ్చారు. కేసీఆర్ అవగాహన, ఆలోచనను కిందిస్థాయి నాయకులు అర్థం చేసుకోలేదు. పార్టీ కార్యకర్తలను ఏనాడూ పట్టించుకోకుండా బీఆర్ఎస్ పార్టీని ప్రజలకు దూరం చేసి ఈ పరిస్థితి తెచ్చారు. 'బీఆర్ఎస్ పార్టీని ఓడించడం.. తెలంగాణ ప్రజలు చేసిన తప్పే" అనడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాను.'అన్నారు. 'బీసీ విద్యార్థి నాయకుడిగా 1980 నుంచే నేను రాజకీయాల్లో కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల్లో రాష్ట్రస్థాయిలో పనిచేసిన నేను తెలంగాణ అభివృద్ధి కోసం కేసీఆర్ సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరాను. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ఎన్నో కరదీపికలు ప్రచురించాను. టీవీ చర్చల్లో పాల్గొన్నాను. పత్రికల్లో వ్యాసాలు రాశాను. ఒక బీసీ నాయకుడిగా బీఆర్ఎస్ పార్టీ కోసం ఎన్నో పనులు చేసినా, పట్టించుకోలేదు. బీఆర్ఎస్ పార్టీ నా సేవలను వాడుకున్నదే తప్ప సరైన గుర్తింపు ఇవ్వలేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తోపాటు, ఇంతకాలం నాకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు త్వరలోనే శ్రేయోభిలాషులతో సమావేశమవుతాను. వారందరి అభిప్రాయం మేరకు ఏ పార్టీలో చేరబోయేదీ వెల్లడిస్తాను'అని పీ.ఎల్.శ్రీనివాస్ వివరించారు.

# బాధితులకు న్యాయం చేయాలి

## ఎస్పీ కిరణ్ ఖరే



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** సమస్యల పరిష్కారం కోసం పోలీసు స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం జరిగేలా సమర్ధవంతంగా పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశించారు. సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ మండలాల నుంచి వచ్చిన 12 మంది బాధితుల నుంచి ఎస్పీ ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. బాధితుల సమస్యలపై విచారణ జరిపి, తగు చర్యలు తీసుకొని, నివేదికను అందజేయాలని ఆదేశించారు. అలాగే ప్రజలు పోలీసులకు శాంతిభద్రతలను కాపాడడంలో సహకరించాలని ఎస్పీ కిరణ్ కోరారు.

# ఎస్ఆర్ఎఫ్ ఒలంపియాడ్‌కు విశేష స్పందన



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ అమరేష్ ఆధ్వర్యంలో గత నెలలో ఎస్ఆర్ఎంట, సీవీఆర్ఎస్ఓ ఒలంపియాడ్ పరీక్షలు నిర్వహించగా అందులో ప్రతిభ చాటిన వెయ్యి మంది స్టూడెంట్స్ కు ఆదివారం వరంగల్ ఎన్ఐటీ క్యాంపస్ లో లెవల్ -2 ఒలంపియాడ్ పరీక్ష నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పరీక్ష రాశారు. క్యాంపస్ లో ఎగ్జామ్ ను దృష్టిలో ఉంచుకొని ఎస్ఆర్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయగా ప్రతిభ చాటిన విద్యార్థులకు ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని గవర్నర్ తో పాటు మంత్రుల చేతుల మీదుగా రవీంద్రభారతిలో బహుమతుల ప్రధాన కార్యక్రమం ఉంటుందని. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ అమరేష్, తోటరాజు, భిక్షపతి, శశి దిలీప్, ప్రశాంత్, నవీన్ కుమార్ పాల్గొన్నారు.




# మహిళలపై వేధింపులు సహించం

## మంత్రి కొండా సురేఖ

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పని చేసే ప్రదేశాలలో స్త్రీలకు భౌతిక, మానసిక, లైంగిక వేధింపులను ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని మంత్రి కొండా సురేఖ హెచ్చరించారు. భారతదేశము సాంప్రదాయాలకు పుట్టినిల్లు అని, ఆ వారసత్వాన్ని మనం కాపాడుకోవాలని, స్త్రీలను గౌరవించడం మన సంప్రదాయమని తెలిపారు. సోమవారం హనుమకొండ క్యాంప్ కార్యాలయంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ లైంగిక వేధింపులపై రూపొందించిన పోస్టర్లు, కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజికవేత్త చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వేణు, దామోదర్, బిట్టు పాల్గొన్నారు.






**మంత్రి సురేఖకు స్వాగతం..**

వరంగల్ వాయిస్, వరంగల్ : నగరంలోని 40వ డివిజన్ లోని ఉర్సు దర్గా ఉత్సవాలను దేవాదాయ,అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కొండా సురేఖకు కార్పొరేటర్ మరుపల్ల రవి పూల మొక్కను ఇచ్చి స్వాగతం పలికారు. ఆయన వెంట మరుపల్ల గౌతమ్, డాక్టర్ నరహరిలు ఉన్నారు.

# ఘనంగా రాములోరికి పూజలు



**వరంగల్ వాయిస్, కాటారం:** అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా కాటారం మండలం, గారేపల్లి సబ్ స్టేషన్ పల్లిలో గల శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాటారం గ్రామపంచాయతీ వార్డు సభ్యురాలు మాచర్ల శ్రీజ రాజేందర్ లతో పాటు కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో పూజలు చేశారు. మాచర్ల బుచ్చక్క మల్లేష్, తోట రవి రవళిల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సబ్ స్టేషన్ పల్లె ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శాయంపేటలో..



**వరంగల్ వాయిస్, శాయంపేట :** అయోధ్య రామాలయంలో శ్రీరామ విగ్రహ ప్రాణప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా సోమవారం శాయంపేటలోని శ్రీ మత్స్య గిరి స్వామి, శ్రీ శివ మార్కండేయ, పత్తిపాక గ్రామంలోని సంజీవ ఆంజనేయస్వామి ఆలయాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఉదయం నుంచి స్వామివారికి అభిషేకాలు, హోమం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అయోధ్యలో జరిగే ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని లైవ్ లో భక్తులు వీక్షించారు. సాయంత్రం మండల కేంద్రంలో స్వామివారి శోభయాత్ర ఘనంగా నిర్వహించారు.

## శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయంలో..



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అయోధ్య రామాలయంలో శ్రీరామ విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా సోమవారం హనుమకొండ డబ్బాల క్రాస్ వద్దర హనుమాన్ నగర్ లో గల శ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శివుడికి, హనుమాన్ విగ్రహాలకు అభిషేకాలు నిర్వహించి, అర్చనలు చేశారు. ఆలయ ప్రాంగణంలో భారీగా ఎల్ సీడీ తెర ఏర్పాటు చేసి అయోధ్యలో జరిగే ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయడంతో భక్తులు వీక్షించి తరించారు. అనతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



**వరంగల్ వాయిస్, పరకాల :** బీఆర్ఎస్ పరకాల పట్టణ కమిటీ కార్యవర్గ సభ్యుడు బొచ్చు కొమురయ్య సతీమణి బొచ్చు వినోద ఆదివారం మరణించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు సోమవారం బొచ్చు వినోద పార్ధివదేహాన్ని సందర్శించి, పూలమాలలువేసి, నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పరకాల పట్టణ కమిటీ అధ్యక్షుడు డాక్టర్.మడికొండ శ్రీను, మునిసిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శనిగరపు నవీన్, బొచ్చు వెంకటేష్, బొచ్చు భాస్కర్, మంద విజేందర్, బొచ్చు సుమన్ ప్రణయ్, మడికొండ కుమార్, బొచ్చు భిక్షపతి, బొచ్చు సుమన్, బొచ్చు జెమినీ, బొచ్చు రమేష్, బొచ్చు శ్రీధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# విద్య, వినయ సంపన్నుడు కృష్ణ ప్రసాద్

**వరంగల్ లోక్ సభ బరిలో రిటైర్డ్ డీజీపీ**
**పరిశీలిస్తున్న భారతీయ జనతా పార్టీ**
**వరంగల్‌తో విడదీయలేని బంధం**
**ఆర్గనైజేషన్‌తో ఎన్నో సేవా కార్యక్రమాలు**
**రాజకీయంగానూ తనదైన ముద్ర**
**ఎంపీగా ఎన్నికైతే మారనున్న సామాన్యుడి బతుకు చిత్రం**



**చదువు సంస్కారం నేర్పిస్తే, సమాజం నడవడికను అలవాటు చేసింది. ఉద్యోగం కర్తవ్యాన్ని బోధిస్తే, సమాజం బాధ్యతను గుర్తు చేసింది. సాధించిన దానితోనే సంతృప్తి చెందకుండా, తనవంతుగా సమాజ సేవలో తలమునకలైన ఉన్నతోద్యోగి కృష్ణ ప్రసాద్. తను, తన కుటుంబమే పరమావధిగా భావిస్తున్న ఈ రోజుల్లో దేశం కూడా తనకు కావాల్సిందే అనే విశాల దృక్పథాన్ని అలవర్చుకున్న మహెూన్నతుడు ఆయన. ఉద్యోగ నిర్వహణలో భాగంగా సమాజాన్ని దగ్గర నుంచి చూసిన అనుభవం ఉన్న ఆయన పేదరికం చేసే వికటాట్టహాసాన్ని కళ్లారా చూసి చలించపోయాడు. ఉద్యోగ నిర్వహణ సమయంలోనే కొత్త సంస్కరణలకు శ్రీకారం చుట్టి ప్రజల్లో జాగృతం తీసుకొచ్చే చర్యలకు అంకురార్పణ చేశారు. అట్టడుగు వర్గాలు, మారుమూల ప్రజలు, గిరిజన గ్రామాల జనాలు కనీస అవసరాలకు కూడా నోచుకోని స్థితిని దూరం చేయడానికి ఐపీఎస్ హెూదాతో పాటు తనలోని మానవతా మూర్తిని తట్టి లేపి లెక్కకు మిక్కిలి సంస్కరణోద్యమాలకు శ్రీకారం చుట్టారు. 'మలుపు' పేరిట అట్టడుగు వర్గాల ప్రజల కోసం ఎన్నో సేవాకార్యక్రమాలు చేపట్టారు. వారికి కావాల్సిన కనీస విద్య, వసతి, ఉపాధి కల్పన దిశగా ప్రభుత్వ పెద్దలతో చర్చించి తన వృత్తికే గౌరవం తీసుకొచ్చారు.**

విద్యకు వినయం తోడైతే అది రిటైర్డ్ డీజీపీ కృష్ణ ప్రసాద్ రూపంలో ఉంటుంది. ఉద్యోగ బాధ్యతకు సేవా గుణం అద్దితే కేరాఫ్ ఆయన మాదిరిగానే కనిపిస్తుంది. తల్లిదండ్రులు మంచి ఉద్యోగులు, వారి పెంపకంలో క్రమశిక్షణగా పెరిగారు. ఎంతో కష్టపడి చదివి దేశంలోనే అత్యున్నతమైన సివిల్ సర్వీస్ (ఐపీఎస్)కు ఎంపికయ్యారు. ఇంకేంటి జీవితానికి అంతకన్నా ఏం కావాలని అనుకోలేదు. తాను చదివిన చదువు, సమాజానికి చేయాల్సిన సర్వీస్, తనవంతుగా నిర్వర్తించాల్సిన బాధ్యతల కోసం అహర్నిశలు ఆలోచించారు. ఉన్నతమైన ఉద్యోగం చేస్తున్నా సమాజానికి ఇంకా ఏమైనా చేయాలి, పేదలకు తనవంతుగా ఏదైనా చేసి సంతృప్తి పడాలనుకుని తహతహలాడారు. అందుకే కృష్ణ ప్రసాద్ ఫౌండేషన్ (కేపీఎఫ్) నెలకొల్పి అట్టడుగు వర్గాలకు కావాల్సిన కనీస అవసరాలు తీర్చుతూ ముందుకు సాగుతున్నారు.

## ఐపీఎస్‌గా ఎదిగిన క్రమం...

నల్గొండలో ట్రైనీ ఏఎస్పీగా ఆయన తన కెరీర్ మొదలుపెట్టారు. ఆ తర్వాత నిజామాబాద్, కామారెడ్డి ఏఎస్పీగా, మెదక్ తో పాటు మరో మూడు జిల్లాలకు ఎస్పీగా సేవలందించారు. అనంతరం లిడ్ క్యాప్ (లెదర్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్) లో సీఎండీగా, ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ విభాగంలో ఈడీగా, వరంగల్ లో డీఐజీగా, విజయవాడ పోలీస్ కమిషనర్ గా పనిచేశారు. ఆ తదుపరి ఆర్టీసీ, పోలీస్ అకాడమీ, పోలీస్ కమ్యూనికేషన్స్ లో డైరెక్టర్ గా విధులు నిర్వర్తించారు. అడిషనల్ డీజీపీగా, మరికొంత కాలం సీఐడీ టెక్నికల్ విభాగంలో అడిషన్ డీజీపీగా, రైల్వేలో డీజీపీగా, అనంతరం రోడ్డు సేఫ్టీ అథారిటీ చైర్మన్ గా, డీజీపీగా ఆయన తన సేవలు అందించారు.

## వరంగల్‌తో బంధం..

కృష్ణ ప్రసాద్ కు వరంగల్ తో ఆత్మీయత పెనవేసుకుంది. ఆయన నిట్ (అప్పటి ఆర్ఈసీ)లో బీటెక్ చదువే రోజుల్లోనే ఇక్కడి వాతావరణాన్ని ఎంతో తీక్షణగా పరిశీలించారు. ఆ తర్వాత ఐపీఎస్ గా సెలెక్ట్ అయిన తర్వాత ఆయన వరంగల్ లో డీఐజీ గా విధులు నిర్వర్తించినప్పుడు ఆయనకు ఇక్కడి ప్రజలతో ప్రత్యేక అనుబంధం ఏర్పడింది. స్థానికుల కష్టాలు, వారి సాధకబాధకాలు చూసిన కృష్ణ ప్రసాద్ 'మలుపు', 'కేపీ ఫౌండేషన్ల'ను ఏర్పాటు చేసి ఎన్నో సామాజిక సేవాకార్యక్రమాలు చేపట్టారు. హన్మకొండలో ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేసి ముఖ్యంగా వెనకబడిన వారికి విద్య నేర్పించడం, యువతకు, నిరుద్యోగులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం ఆయన చేసిన ప్రత్యేక సేవా కార్యక్రమాలుగా చెప్పొచ్చు. మరీ ముఖ్యంగా మహిళలకు కుట్టు శిక్షణ ఇప్పించి సర్టిఫికెట్లు అందజేయడంతో పాటు వారికి స్వయం ఉపాధి కల్పించే దిశగా బ్యాంకులతో మాట్లాడి రుణ సదుపాయాలు కల్పించడానికి కూడా కృష్ణ ప్రసాద్ కృషి చేశారు.

## ఎంపీకి కలిసొచ్చే అంశాలు..

రిటైర్డ్ డీజీపీ కృష్ణ ప్రసాద్ 2022 లో అమిత్ షా సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. పార్టీ అధిష్టానం అప్పగించిన ప్రతి పనిని ఎంతో చాకచక్యంగా నిర్వర్తిస్తూ ఇతర పార్టీలకు దిమ్మతిరిగిపోయే జవాబు ఇచ్చే ఆయన నైపుణ్యం చూసి ఆయనను పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించింది. ఉమ్మడి వరంగల్ జిల్లాతో ఎంతో అనుబంధం, ఇక్కడి ప్రజలతో ఒక్కడిగా కలిసిపోయిన కృష్ణ ప్రసాద్ ను బీజేపీ రాబోయే లోక్ సభ ఎన్నికల్లో వరంగల్ స్థానం నుంచి బరిలో దింపేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. టిక్కెట్ రేసులో ఆయన పేరు ప్రధానంగా పరిశీలనలో ఉన్నట్టు సమాచారం. పలు స్వచ్ఛంద సంస్థలను నెలకొల్పి ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు ఆయన అందించిన సేవలు, ప్రజల జీవన విధానాల్లో ఆయన తీసుకొచ్చిన సంస్కరణలు ఆయనకు ఎక్కువ అవకాశాలను కల్పిస్తున్నట్టు వినికిడి. సంస్కారం, ప్రజా జీవితంతో పెనవేసుకున్న అనుబంధం, ఇక్కడి దైనందిన జీవితాలను చూసిన వ్యక్తిగా కృష్ణ ప్రసాద్ పేరు దాదాపు ఖరారైనట్టు తెలుస్తోంది. ఆయన లాంటి మేధావులు, ఇక్కడి సామాన్యుడితో మమేకమైన ఒక రిటైర్డ్ అధికారి రాజకీయ నేతగా వస్తే ప్రజల జీవితాలు కూడా తీర్చిదిద్దబడుతాయని అటు వరంగల్ జనం, ఇటు బీజేపీ పార్టీలోని పలువురు నేతలు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



## కేపీ, మలుపు ఫౌండేషన్లు..

కేవలం ఉద్యోగ బాధ్యతలే కాకుండా సమాజ సేవలో తనదైన మార్కు ఉండాలని కృష్ణ ప్రసాద్ ఎంతో తహతహలాడేవారు. చదువుకుని ప్రయోజకుడిగా మారినందుకు తనవంతుగా సమాజానికి, ప్రజలకు ఏదైనా చేయాలని ఉబలాటపడేవారు. ఆ తాపత్రయం నుంచి పురుడుపోసుకున్నదే కృష్ణ ప్రసాద్ ఫౌండేషన్ (కేపీఎఫ్). ఎంతో దూర చూపుతో ప్రజలు పడుతున్న కష్టాలను తీర్చడానికి చేపట్టాల్సిన తక్షణ కర్తవ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ నాన్ ప్రాఫిట్ ఆర్గనైజేషన్ ను రిజిస్టర్ చేయించారు. ఈ ఫౌండేషన్లు ముఖ్యంగా నాలుగు ఇష్యూల మీద ఫోకస్ పెట్టింది. సమాజాన్ని జాగృతం చేయాలంటే విద్యతోనే సాధ్యమని తెలిసిన కృష్ణ ప్రసాద్ ఆ దిశగా చర్యలకు ఉపక్రమించారు. అందునా బాలికలకు విద్య అందించాల్సిన అవసరాన్ని కేపీ ఫౌండేషన్ గుర్తించి తగిన చర్యలు తీసుకుంది. దానితో పాటు పేదలకు ఆరోగ్యపరమైన సలహాలు, సూచనలు చేయడమే కాకుండా ఆహారలోపంతో బాల్యం ఉండొద్దని అందుకు కావాల్సిన అవసరాలు తీర్చడానికి ఫౌండేషన్ నడుంబిగించింది. అదేవిధంగా ఉపాధి, ఉద్యోగ కల్పనే ధ్యేయంగా కేపీ ఫౌండషన్ విశేష కృషి చేసింది. యువతకు ఉచితంగా ఉపాధి కల్పన శిక్షణ ఇవ్వడమే కాకుండా బతుకు పోరాటంలో ఉద్యోగ అన్వేషణలో తనవంతుగా సహకారం అందించే కార్యక్రమాలు కూడా చేపడుతోంది. దేశ భవిష్యత్ యువత చేతిలోనే ఉందనే పెద్దల మాటలను ఆచరణలో ఫౌండేషన్ చూపింది. యువతకు సమయానుకూలంగా టెక్నిక్స్ నేర్పించడమే కాకుండా భవిష్యత్ అవసరాలకు దానిని ఎలా వినియోగించుకోవాలో కూడా అలవాటు చేసింది. వీటితో పాటు ఎంఎస్ఎంఈ, వాతావరణ క్లైమెట్ ఆక్షన్ వంటి పలు కీలక విషయాలపై కేపీ ఫౌండేషన్ ప్రధానంగా దృష్టి సారించింది.



### కుటుంబ నేపథ్యం..

పేరు : కృష్ణ ప్రసాద్
తండ్రి : టీ.సుబ్బయ్య (రిటైర్డ్ ప్రిన్సిపాల్)
తల్లి : టి.విజయ లక్ష్మి (రిటైర్డ్ టీచర్)
పుట్టిన తేదీ : 2 మార్చి 1960 (హైదరాబాద్)

### విద్యాభ్యాసం..

ప్రాథమిక విద్య : సెయింట్ అన్స్ హైస్కూల్, విజయ నగర్ కాలనీ, హైదరాబాద్
సెకండరీ విద్య : లిటిల్ ఫ్లవర్ హైస్కూల్, అబిడ్స్ హైదరాబాద్
ఇంటర్మీడియట్ : లిటిల్ ఫ్లవర్ జూనియర్ కాలేజీ, అబిడ్స్, హైదరాబాద్
బీటెక్ : రీజినల్ ఇంజినీరింగ్ కాలేజ్ వరంగల్
ఎంబీఏ : ఐఐఎం, అహ్మదాబాద్
ఎల్ఎల్బీ : ఉస్మానియా యూనివర్సిటీ
పీహెచ్ డీ : ఉస్మానియా యూనివర్సిటీ









- గడ్డం కేశవమూర్తి

# అంతా రామమయం













**ఆదర్శ జీవితానికి రాముడు ప్రతీక**

**ప్రాణ ప్రతిష్ఠతో మార్మోగుతున్న రామనామం**

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్**

**శివనగర్ లోని రామాలయంలో ప్రత్యేక పూజలు**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** కుటుంబ వ్యవస్థకు మూలం రామాయణం అని, రాముడు ఆదర్శ జీవితానికి ప్రతీక అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు. అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠా కార్యక్రమం సందర్భంగా సోమవారం శివనగర్ లోని రామాలయంలో గంట రవికుమార్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువుల ఆత్మాభిమానానికి ప్రతీక అయినా భవ్యమైన శ్రీరామ మందిరంలో సోమవారం శ్రీరాముడిని ప్రాణ ప్రతిష్ట చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ రోజు భారతదేశంలోనే కాకుండా ప్రపంచంలోనే సువర్ణ అక్షరాలతో లిఖించబడిన రోజు అన్నారు. అయోధ్య శ్రీరామచంద్రుని ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా తిలకించేందుకు సాదుసంతులు, ఆధ్యాత్మిక వేత్తలు, ప్రపంచ దేశాల ప్రతినిధులు వేచి చూశారంటేనే అందరిలో రామ భక్తి ఎలా ఉందో తెలుస్తుందన్నారు. అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ఠ తర్వాత విశ్వమంతా రామనామ సంకీర్తనతో మార్మోగుతోందన్నారు. రాబోయే రోజుల్లో అయోధ్య నగరం ప్రపంచ ఆధ్యాత్మిక రాజధాని అవుతుందనడలో అతిశయోక్తి లేదన్నారు. శ్రీరాముని గుడి నిర్మాణం కోసం నిధి సమర్పన్ అభియాన్ పేరుతో 2021 జనవరి 15న ప్రారంభించి 45 రోజులపాటు చేపట్టిన విరాళాల సేకరణ కార్యక్రమంలో తర, తమ భేదం లేకుండా అందరూ నిధులు ఇచ్చారన్నారు. పూజా కార్యక్రమాల్లో స్థానికులు, కాలనీవాసులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పలు డివిజన్లు, మండలాల్లో అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హనుమకొండలో..

అయోధ్యలోనీ బాలరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సోమవారం హనుమకొండ జిల్లా పరిధిలోని 52వ డివిజన్ – రాంనగర్, 48వ డివిజన్ – దర్గా, 54వ డివిజన్ పరిధిలోని శ్రీ దాసంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్ పై అయోధ్యలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా జరిగిన ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని స్థానిక ప్రజలతో కలిసి బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ తదితరులు తిలకించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు.

## 33వ డివిజన్లో..

33 వ డివిజన్ సాకరాశి కుంట పోచమ్మ గుడి వద్ద మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంద శ్రీనివాస్, గాదె మధు సూధన్, పత్తిపాక సాంబశివుడు, పడాల కృష్ణ, పూజారి సంపత్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్, బీజేపీ నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా మందరిరంలో..

రామ మందిరం పున ప్రతిష్ట సందర్భంగా హనుమకొండ కొత్త బస్టాండ్ ఎదురుగా వ్యాపారస్తులు అందరు కలిసి సాయిబాబా భక్తులందరికీ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, తోట పవన్, సతీష్ రెడ్డి, మిరుకుల మనోహర్, శ్రీనివాస్ హొటల్ యజమానులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## గోవిందరాజుల గుట్ట ప్రాంతంలో..

చరిత్రకు నిలయమైన మన గోవిందుడి కొండ నుంచి సోమవారం సాయంత్రం 4 గంటలకు శ్రీ గోవిందరాజస్వామి ప్రధాన అర్చకులు వరియోగుల శ్రీనివాస స్వామి ఆధ్వర్యంలో శ్రీరామ శోభాయాత్ర మహొత్సవం అత్యంత వైభవ్వేతంగా నిర్వహించారు. ఈ శోభాయాత్ర ప్రారంభోత్సవానికి తెలంగాణ అర్చక సమైక్య రాష్ట్ర అధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మ విచ్చేసి ప్రారంభించారు. శ్రీ గోవిందరాజ స్వామి అనువంశిక అర్చకులు వరయోగుల లక్ష్మణస్వామి, పవన్ కుమార్ స్వామి, క్రాంతికుమార్ స్వామిలతోపాటు భక్తులు, దాతలు ఆకుల అమరేందర్, మరిపెల్లి సంజీవరావు, బండా శ్రీనివాస్, రాపాక ఉపేందర్ లతోపాటు భక్తులు వనం శశిధర్, తోట శివ, నర్రా శశిధర్, శశికాంత్, చాగంటి దిలీప్, శివ తదితరులు పాల్గొన్నారు.

## కరీమాబాద్లో శోభాయాత్ర..

కరీమాబాద్ లోని శ్రీ సీతారామ స్వామి ఆలయంలో సీతరామస్వామి భక్త మండలి ఆధ్వర్యంలో ఉదయం 6 గంటలకు అభిషేకాలు, అర్చనలు, పూజ కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం నాలుగు గంటలకు స్వామి వారి శోభాయాత్ర కన్నుల పండువగా సాగింది. రామస్వామి గుడి నుంచి సుభాశ్ విగ్రహం వరకు తిరిగి అక్కడినుంచి కామునిపెంట మీదుగా రామస్వామి గుడికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో గోగికార్ అనిల్ కుమార్, గుడిమల్ల నరేష్, ఇప్పకాయల నాగరాజు, రయశెట్టి కిషోర్, రంజిత్, కృష్ణ, సతీష్, రాఘవ, ప్రభాకర్, మని, విశాల్, దిలీప్, అయ్యప్ప, వీరన్న, రవి, తదితరలు పాల్గొన్నారు.

## చింతల్లో..

అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా వరంగల్ తూర్పు నియోజవర్గం పరిధిలోని 36వ డివిజన్ చింతల్ శ్రీ భక్త హనుమాన్ దేవస్థానం ప్రాంగంలో ఏర్పాటు చేసిన ఎల్ ఈడీ స్క్రీన్ ద్వార స్థానికులు తిలకించారు. కార్యక్రమం అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ఐటీ, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఆడెపు వెంకటేష్, దేవస్థాన కమిటీ సభ్యులు, పూజారులు, డివిజన్ బీజేపీ నాయకులు, రాముడి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## దుర్గాదేవి కాలనీలో..

నగరంలోని దుర్గాదేవి కాలనీలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని లైవ్ ద్వారా వీక్షించేందుకు స్థానికులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం 9 గంటలనుంచే ప్రారంభమైన పూజా కార్యక్రమాలు సాయంత్రం వరకు అంగరంగ వైభవంగా సాగాయి. 6.30గంటలకు దుర్గాదేవి గుడి ఆవరణలో కల్చరల్ ప్రోగ్రాం నిర్వహించారు.

## అండర్ బ్రిడ్జి ప్రాంతంలో..

అయోధ్యలో రామ మందిర ప్రారంభోత్సవం, ప్రాణ ప్రతిష్ట సందర్భంగా వరంగల్ నగరంలో అండర్ బ్రిడ్జ్ సమీపంలోని రాజేష్ స్వీట్ హొటల్ యజమాని రాజేష్ ఆధ్వర్యంలో ఏర్పాటైన ప్రత్యేక కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరయ్యారు.

# వినతుల పరిష్కారానికి చర్యలు తీసుకోండి



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** జిల్లా కలెక్టరేట్ లోని సమావేశపు హాల్ లో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, అధికారులు పాల్గొని వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు 45వినతులను అందజేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను ఆయా శాఖల అధికారులు త్వరితగతిన పరిష్కార చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డిఓ ఏ.శ్రీనివాస్ కుమార్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మనషులను కలిపేదే కవిత్వం



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** తెలంగాణ రచయితల సంఘం ఆధ్వర్యంలో అడ్వకేట్స్ కాలనీలో గల ప్రముఖ దారు శిల్పి మర్రి గోపాల్ రెడ్డి స్వగృహంలో ఆదివారం సాయంత్రం "కవిత్వంతో కలుద్దాం-21"వ కార్యక్రమం ప్రముఖ కవి పొట్లపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనషులను కలిపేదే కవిత్వమని, కవులు వారిదైన సొంత ముద్రను ఏర్పాటు చేసుకొని రచనలు చేయాలని అన్నారు. సంస్థ కార్యదర్శి బిల్ల మహేందర్ ఆధ్వర్యంలో కవులు కవిత్వ పఠనం అనంతరం ప్రముఖ కవయిత్రి నెల్లుట్ల రమాదేవి కవితలను విశ్లేసిస్తూ కవికి లోతైన చూపు ఉన్నప్పుడు మాత్రమే మంచి కవిత్వం రాయగలుగుతాడని అన్నారు. కార్యక్రమంలో దారు శిల్పి మర్రి గోపాల్ రెడ్డిని సత్కరించారు. కవులు కేశిరెడ్డి మాధవి, అరవింద, అంజనీదేవి, చింతల కమల, రామా రత్నమాల, గజ్వెల్లి రామనరసింహస్వామి, శ్రీధర్ స్వామి, సురేందర్ ,కోడం కుమారస్వామి, లీల పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com